**శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం**

**అడ్మిన్  ఆఫీసు , ములుగు (గ్రామం & మండలం), సిద్దిపేట్ జిల్లా – తెలంగాణ**

# తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలు

**09-07.2026 నుండి 15-07-2026**

**గత రెండు  రోజుల వాతావరణం**

గత రెండు రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో ఆకాశం ఎక్కువగా మబ్బులు ఉండి, చాలా ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి. ముఖ్యంగా ఉత్తర మరియు మధ్య తెలంగాణ జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ వర్షాలు నమోదయ్యాయి. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాల సమయంలో ఈదురుగాలులు కూడా వీచాయి. మబ్బులతో కూడిన వాతావరణం మరియు వరుస వర్షాల కారణంగా పగటి వేళల్లో వేడి తగ్గింది. గరిష్ట ఉష్ణోగ్రతలు 28°C నుండి 31°C మధ్య, కనిష్ట ఉష్ణోగ్రతలు 22°C నుండి 25°C మధ్య నమోదయ్యాయి.

**వచ్చే ఐదు రోజుల వాతావరణ సూచన**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన  సమాచారం ప్రకారం పగటి ఉష్ణోగ్రతలు  32 నుండి 34 డిగ్రీల సెల్సియస్ మధ్య రాత్రి ఉష్ణోగ్రతలు 23 నుండి 25 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**మొదటి రోజు** (**09/07/2026 08:30** గంటల నుండి **10/07/2026 08:30** గంటల వరకు)

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది." బలమైన ఉపరితల గాలులు (40—50 కి.మీ./గంట వేగంతో) తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వీచే అవకాశం ఉంది.

**రెండవ రోజు** (**10/07/2026 08:30** గంటల నుండి **11/07/2026 08:30** గంటల వరకు)

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే కురిసే అవకాశం ఉంది."  బలమైన ఉపరితల గాలులు (40—50 కి.మీ./గంట వేగంతో) తెలంగాణ రాష్ట్రంలోని అక్కడక్కడ వీచే అవకాశం ఉంది.

**మూడవ రోజు** (**11/07/2026 08:30** గంటల నుండి **12/07/2026 08:30** గంటల వరకు)

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది."  బలమైన ఉపరితల గాలులు (40—50 కి.మీ./గంట వేగంతో) తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వీచే అవకాశం ఉంది.

**నాలుగవ రోజు** (**12/07/2026 08:30** గంటల నుండి **13/07/2026 08:30** గంటల వరకు)

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది."  బలమైన ఉపరితల గాలులు (40—50 కి.మీ./గంట వేగంతో) తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వీచే అవకాశం ఉంది.

**ఐదువ  రోజు** (**13/07/2026 08:30** గంటల నుండి **14/07/2026 08:30** గంటల వరకు)

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది."  బలమైన ఉపరితల గాలులు (40—50 కి.మీ./గంట వేగంతో) తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వీచే అవకాశం ఉంది.

కూరగాయలు

- భారీ వర్షాల వల్ల నష్టం తగ్గించి, ఆరోగ్యవంతమైన నారు మొక్కలను పొందడానికి కూరగాయల నర్సరీలను రక్షిత సాగు (Protected Cultivation) పద్ధతిలో ఏర్పాటు చేయాలి.
- నర్సరీ మడులు మరియు ప్రదాన పంట పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా సరైన నీటి పారుదల ఏర్పాట్లు చేయాలి. నీరు నిల్వ ఉంటే నారు కుళ్ళు, వడలు తెగులు మరియు ఇతర నేల ద్వారా వ్యాపించే తెగుళ్లు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది.
- నర్సరీలో నారు కుళ్లు లక్షణాలు కనిపించిన వెంటనే మాంకోజెబ్ @ 2 గ్రా./లీటరు నీటికి లేదా మెటాలాక్సిల్ + మాంకోజెబ్ 72% WP @ 2.5 గ్రా./లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- భారీ వర్షాలకు ముందు నత్రజని ఎరువులు వేయకూడదు. వర్షాల వల్ల ఎరువులు నీటితో కలిసి కొట్టుకుపోయే అవకాశం ఉంటుంది. అందువల్ల వర్షాలు లేని సమయంలో లేదా వర్షం తగ్గిన తర్వాత ఎరువులు వేయాలి.
- అధిక తేమ మరియు వరుస వర్షాల వల్ల ఆకు మచ్చ తెగులు, ఆకు మాడు తెగులు, బూజు మరియు బూడిద తెగులు , వెర్రి తెగులు, బ్యాక్టీరియల్ ఆకు మచ్చ తెగులు మరియు పండు కుళ్లు వంటి తెగుళ్లు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి పంటను తరచూ పరిశీలిస్తూ అవసరమైన నివారణ చర్యలు చేపట్టాలి.
- రసం పీల్చే పురుగులు మరియు వైరస్ వ్యాధులను వ్యాప్తి చేసే కీటకాలను నియంత్రించడానికి ఎకరానికి 20 పసుపు రంగు జిగురు అట్టలు మరియు 20 నీలం రంగు జిగురు అట్టలు ఏర్పాటు చేయాలి.
- పేను బంక, తెల్లదోమలు, తామర పురుగు వంటి రసం పీల్చే పురుగుల నివారణకు వర్షం లేని సమయంలో ఇమిడాక్లోప్రిడ్ @ 0.3 మి.లీ./లీటరు నీటికి లేదా ఫిప్రోనిల్ @ 2 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- వర్షం పడుతున్న సమయంలో లేదా బలమైన గాలులు వీచే సమయంలో పురుగుమందులు లేదా శిలీంద్రనాశక మందులు పిచికారీ చేయరాదు. పిచికారీ చేసిన తర్వాత కనీసం 6–8 గంటల పాటు వర్షం పడే అవకాశం లేని సమయంలో, సిఫారసు చేసిన మోతాదులో మాత్రమే పిచికారీ చేయాలి.

- మిరప

  - ఎత్తైన, నీరు నిల్వ కాకుండా ఉండే నర్సరీ మడులను ఏర్పాటు చేయాలి. విత్తన శుద్ధి చేసి, సరైన నీటి పారుదల సౌకర్యం కల్పించడం ద్వారా నారు కుళ్ళు వ్యాధి మరియు అధిక వర్షాల వల్ల కలిగే నష్టాన్ని నివారించవచ్చు.
  - నల్ల తామర పురుగులు మరియు మిరప లీఫ్ కర్ల్ వైరస్‌ను తట్టుకునే హైబ్రిడ్లను ఎంపిక చేయాలి. అర్క తేజస్వి (Arka Tejaswi) హైబ్రిడ్ సాగుకు అనుకూలంగా సిఫారసు చేయబడింది. నర్సరీలో విత్తనాలను వరుసల పద్ధతిలో విత్తడం వల్ల మొక్కల పెరుగుదల మెరుగుపడి, నిర్వహణ సులభంగా ఉంటుంది.

పండ్లు

- **మామిడి**
    - చెట్ల మధ్యలో అంతర పంటగా జనుము లేదా జీలుగ 10 కిలోలు ఎకరానికి చొప్పున వేసి పూత దశ కన్నాముందే భూమిలో కలియదున్నాలి.
    - 10 సంవత్సరాల వయసు గల ప్రతి చెట్టుకు బాగా చివికిన పశువుల ఎరువు (సుమారు50 కిలోలు) ప్రతి చెట్టు పాదులో వేయాలి మరియు సిఫారసు చేసిన మోతాదులో 1500 గ్రాయూరియా + 4000 గ్రా SSP + 1000 గ్రా పోటాషియం వేసుకోవాలి (MOP). కత్తిరింపులు చేసిన 15 రోజుల వరకు నత్రజని ఎరువులు వేయకూడదు.
    - ఆకు గూడుకట్టు పురుగుల గూళ్ళను వెదురు కర్రలతో దులిపి, క్లోరిపైరిఫాస్ @ 2 మి.లీ/లీ లేదా ఎసిఫేట్ @ 1.5 గ్రా/లీ. పిచికారీ చేయాలి.
- **జామ**
    - టీ దోమ మరియు కాంకర్ యొక్క సంక్లిష్ట లక్షణాలు గమనించినట్లయితే, దెబ్బతిన్న పండ్లను సేకరించి నాశనం చేయాలి మరియు తరువాత ల్యామ్డాసైహలోథ్రిన్@ 0.5-1.0 మి.లీ/లీటరు + (కార్బెండజిమ్ + మాంకోజెబ్)@ 2 గ్రా/లీచొప్పున పిచికారీ చేయాలి.
    - 05 సంవత్సరాలు ఆ పైన వయసు గల ప్రతి చెట్టుకు బాగా చివికిన పశువుల ఎరువు (సుమారు 75 కిలోలు) ప్రతి చెట్టుపాదులో వేయాలి మరియు సిఫారసు చేసిన మోతాదులో 545 గ్రా యూరియా + 1250 గ్రా SSP + 425గ్రా పోటాషియం వేసుకోవాలి (MOP).
- **నిమ్మ మరియు బత్తాయి**
    - తగినంత వర్షం పడక పోతే, నిమ్మ మరియు బత్తాయి తోటలలో కాయ బాగా పెరగడానికి నీటిపారుదల ద్వారా నేలలో తగినంత తేమను కాపాడుకోవాలి.
    - బత్తాయిలో మంగు నివారణకు, ఓమైట్ (2 ml/l) లేదా డైకోఫాల్ (5 ml/l) లేదా ఫాసలోన్ (3 ml/l) పిచికారీ చేయాలి.
    - నిమ్మలో గజ్జితెగులు గమనించినట్లయితే, తెగులు సోకిన కొమ్మలు మరియు ఆకులను తొలగించి నాశనం చేయాలి. కాపర్ ఆక్సిక్లోరైడ్ 50 WP @ 30 g + స్ట్రెప్టోసైక్లిన్ 1 g 10 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలి.

- **నేరేడు** - చెట్ల అడుగుభాగంలో నీరు నిల్వ ఉండకుండా చూడాలి. అధిక తేమ కారణంగా వచ్చే పురుగులు, వ్యాధులను క్రమం తప్పకుండా పరిశీలించాలి. వర్షం లేని సమయంలో మాత్రమే సిఫార్సు చేసిన పోషకాలను అందించాలి.

**ఔషధ మరియు సుగంధ మొక్కలు**

- **పసుపు**
  - ఎక్కువకాలం పొడి వాతావరణం ఉన్నప్పుడు, నేలలో తేమను కాపాడటానికి తగిన మల్చింగ్ విధానాన్ని వాడాలి.
  - నీరు నిలవడం వల్ల దుంపలు కుళ్ళిపోతాయి కాబట్టి, సరైన నీటిపారుదల ఉండేలా చూసుకోండి మరియు భారీ వర్షాలు కురిసినప్పుడు నిలిచిపోయిన అదనపు నీటిని వెంటనే తొలగించాలి.
  - ఎకరానికి 8 - 10 మంది కూలీలను ఉపయోగించి ఒకసారి చేతితో కలుపు తీయాలి.
  - వర్షపాతం పరిమాణం మరియు విస్తరణను బట్టి 1 - 3 సార్లు నీటి పారుదల అందించాలి
- **అల్లం**
  - నీరు నిలవడం వల్ల దుంపలు కుళ్ళిపోతాయి కాబట్టి, సరైన నీటిపారుదల ఉండేలా చూసుకోవాలి. మరియు భారీ వర్షాలు కురిసినప్పుడు నిలిచిపోయిన అదనపు నీటిని వెంటనే తొలగించాలి.
  - ఎకరానికి 8 - 10 మంది కూలీలను ఉపయోగించి ఒకసారి చేతితో కలుపు తీయాలి.
  - వర్షపాతం పరిమాణం మరియు విస్తరణను బట్టి 1 - 3 సార్లు నీటి పారుదల అందించాలి.

- **అలొవెరా** - సక్కర్లను 60 X 60 సెం.మీ. లేదా 60 X 45 సెం.మీ. దూరంలో నాటాలి. నాటే ముందు సక్కర్లను 0.1% కార్బెండాజిమ్ (1–2 గ్రా./లీటరు నీరు) ద్రావణంలో 5 నిమిషాలు ముంచి పొలంలో నాటాలి. "IC111271, IC111269, IC111280" వంటి రకాలు అనుకూలం. CIMAP, లక్నో విడుదల చేసిన 'AL-1' రకం కూడా సాగుకు అనువైనది.
- **అశ్వగంధ:** భారీ వర్షాల సమయంలో నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజ్ కాలువలు ఏర్పాటు చేయాలి. ఆకుమచ్చ (Leaf blight), డైబ్యాక్ వ్యాధులు కనిపిస్తే డైథేన్ M-45 (2–3 గ్రా./లీటరు నీరు) పిచికారీ చేయాలి. వేరు/కాలర్ కుళ్ళు వ్యాధి నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ (2.5–3 గ్రా./లీటరు) లేదా సాఫ్ (2.5 గ్రా./లీటరు) వాడాలి.
- **లెమన్‌గ్రాస్:** కోత అనంతరం నేలపై 10–15 సెం.మీ. ఎత్తులో మిగిలిన మొక్క భాగాలను నాటే పదార్థంగా ఉపయోగించవచ్చు. లేకపోతే ఎకరానికి 20,000–22,000 కొత్త సక్కర్లు (స్లిప్స్) నాటడానికి సిద్ధం చేసుకోవాలి.
- **జెరానియం:** నాటిన వెంటనే పంటకు మొదటి నీటిపారుదల అందించాలి.
- **పుదీనా:** పంట కోతకు సిద్ధంగా ఉంటుంది. మొదటి కోత నాటిన 5 నెలల తర్వాత తీసుకోవచ్చు. తరువాత ప్రతి 3 నెలల వ్యవధిలో కోతలు తీసుకోవచ్చు. సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే సుమారు 4 సంవత్సరాల వరకు ఆర్థిక దిగుబడి పొందవచ్చు.
- **తులసి:** నాణ్యమైన, విత్తన శుద్ధి చేయబడిన విత్తనాలను ఎంపిక చేసుకొని విత్తుకోవాలి. విత్తిన వెంటనే పొలానికి నీరందించాలి. పొలంలో వర్షపు నీరు అధికంగా నిల్వ ఉంటే, వెంటనే బయటకు మళ్లించాలి.
- **ధనియాలు** - పొలంలో నీరు నిల్వ ఉండకుండా తగిన పారుదల ఏర్పాటు చేయాలి. కలుపు మొక్కలను తొలగిస్తూ, శిలీంధ్ర (ఫంగల్) వ్యాధులను గమనించాలి. కోతకు వచ్చిన పంటను వర్షం లేని సమయంలో కోసి, బాగా ఎండబెట్టి నిల్వ చేయాలి.

- **మెంతులు** - పొలంలో నీరు నిల్వ ఉండకుండా చూడాలి. కలుపు మొక్కలను తొలగించి, ఆకుమచ్చ వంటి శిలీంధ్ర వ్యాధులను పరిశీలించాలి. వర్షం లేని సమయంలో కోత చేసి, మొక్కలను బాగా ఎండబెట్టిన తర్వాత నిల్వ చేయాలి.
- **ఆయిల్ పామ్**
  - వర్షాకాలంలో ముందుజాగ్రత్తగా కొమ్ము పురుగు నివారణకు **ప్రొపికోనాజోల్ డైఫెనోకోనాజోల్** + @ 1 మి లీటర్/.లీ.లేదా **కార్బెండాజిమ్ మాంకోజెబ్** + @ 3 గ్రా+ లీటర్/. **స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్** @ 2 గ్రాలీటర్ /. మిశ్రమంతో ద్రావణం తయారుచేసి, మొక్క మొవ్వు భాగం, గెలలపై మరియు పాదు భాగంలో పూర్తిగా తడిచేలా పిచికారీ చేయాలి.
  - కొమ్ము పురుగు నివారణకు 20 గ్రాముల నాఫ్తలీన్ గుళికలను రంధ్రాలు చేసిన కవర్లు లేదా సీసాలలో ఉంచి, వాటిని మొవ్వు భాగంలో అమర్చాలి.
  - రుగోస్ స్పైరలింగ్ తెల్లదోమను సమర్థవంతంగా అరికట్టడానికి, లీటర్ నీటికి R55 లేదా ఇసారియా ఫ్యూమోసోరోజియా (Isaria fumosorosea) 5 మి.లీ. + 5 గ్రాముల సర్ఫ్ పౌడర్ కలిపి, హై-వాల్యూం స్ప్రేయర్ ద్వారా గ్రామంలోని రైతులందరూ ఒకేసారి (సమిష్టిగా) పిచికారీ చేయాలి.

**పూలు**

- **చామంతి** - మొక్కలు నాటిన ఒక నెల తర్వాత తలలు తృంచాలి. ఫెర్టిగేషన్ ద్వారా సిఫార్సు చేసిన ఎరువుల మోతాదు ప్రకారం మిగిలిన పావు వంతు భాస్వరం మరియు ముప్పావు వంతు నత్రజని, పొటాషియం ఎరువులను అందించాలి. తెగుళ్ల దాడిని నివారించడానికి ముందస్తు జాగ్రత్తగా వేపనూనె 1% @ 4 మి.లీ/లీ చొప్పున పిచికారీ చేయాలి.
- **ట్యూబెరోస్** - నాటడం జూన్ మరియు జూలైలలో దుంపలు నాటడం చేయవచ్చు. 40x30 సెం.మీ. అంతరం దూరం పాటించాలి. సిఫార్సు చేసిన NPK ఎరువులు మరియు సేంద్రీయ ఎరువులను ఎకరానికి 5 టన్నుల చొప్పున విభజించి వేయండి. ప్రతి మూడు నెలలకు అంటే జూన్- సెప్టెంబర్- డిసెంబర్- మార్చి.
- **అన్నీ పూల తోటలలో తీసుకోవలసిన జాగ్రత్తలు**
  - పొలంలో అదనముగా ఉన్న నీటిని తొలగించాలి.
  - రసం పీల్చే పురుగుల నివారణకు 15 రోజుల వ్యవధిలో 5 మి లీటరు వేపనూనె లేదా ఇమిడాక్లోప్రైడ్/లీ. @0.4 మి/లీ.లీటర్ నీటికి హెలికోవర్పా మరియు స్పోడోప్టెరా లార్వా కోసం స్పినోసాడ్ @ 0.3 గ్రాలీ / లేదా లార్విన్@ 1 గ్రా లీతో పిచికారీ/చేయాలి.
  - మొక్కకు ఊత ని అందించాలి . పంటపై భారాన్ని తగ్గించడానికి దెబ్బతిన్న పువ్వులను తొలగించాలి.
  - 19;19;19; NPK @ 5 గ్రా. లీటర్ నీటికి కలిపి పిచ్చికారి చేయాలి.